# 5

## సంఘము :

# దాని స్థాపన (2)

**యోహానునుండి ఆరోహణంవరకు రాజ్యము**

1. **సంఘము – రాజ్యము ఒకే నియామకమై ఉన్నవా (మత్తయి 16:18, 19)? ప్రభువు బల్ల ఎక్కడ ఉండాలి (లూకా 22:29, 30)? కొరింథులో అది ఎక్కడ ఉంది (1 కొరింథీ. 11:18–22)?**
2. **రాజ్యము సమీపమైయున్నట్టు ప్రకటించిందెవరు (మత్తయి 3:1, 2)?**
3. **క్రీస్తు తన సువార్త ప్రకటనను ఎలా ఆరంభించాడు (మత్తయి 4:17)?**
4. **పరిమితి చేయబడిన ఆ దేశంలో, అపొస్తలులు ఎలా ప్రకటించారు (మత్తయి 10:7)?**
5. **రాజ్యమును గూర్చి డెబ్బది మంది యొక్క సందేశమేమి (లూకా 10:9)?**
6. **ప్రార్థించుడని శిష్యులు ఎలా నేర్పించబడ్డారు (మత్తయి 6:10)?**
7. **చివరి రాత్రి భోజనంలో, రాజ్యాన్ని గూర్చి ప్రభువు ఏమి చెప్పాడు (లూకా 22:18)?**
8. **చనిపోతున్న దొంగ యొక్క చివరి విన్నపమేమి (లూకా 23:42)?**
9. **ఆరోహణానికి ముందు దాని పునరుద్ధరణ కొరకు ఎవరు అడిగారు (అపొ. 1:6)? గనుక, ఆ కాలానికి ముందుగా రాజ్యం స్థాపింపబడియుందా?**

## సంగ్రహము

| **ముందుగా రాజ్యము** | | **పెంతెకొస్తు తరువాత** |
|---|---|---|
| "సమీపముగా ఉన్నది" | | రాజ్యములోని భాగము, ప్రకటన 1:6 |
| "సమీపమైయున్నది" | పెంతెకొస్తు | రాజ్యములోనికి మార్చబడింది, కొలస్సీ. 1:13, 14 |
| "దగ్గరకు వచ్చియున్నది" | | రాజ్యము యివ్వబడింది, అపొ. 2:30 |
| "రానున్నది" | | బలముతో వచ్చింది, అపొ. 2:1–4 |
| "ఎదురు చూడబడింది" | | 3000 మంది పౌరులు, అపొ. 2:38, 41 |
| "కట్టుదును" | | యెరూషలేములో కట్టబడింది, అపొ. 2:47; 8:1; 11:22 |

## ప్రభువైన యేసు మరియు సంఘము

1. ఆయన "వాగ్దానము" "నెరవేర్పు" అనేవాటి క్రింద లేఖన భాగాలను చదువు. వాటి క్రింద పేర్కొనబడిన విషయాలను పోల్చి చూడు

| ఆయన "వాగ్దానం" (మత్తయి 16:16-19) | | "నెరవేర్పు" (అపొ. 2:14-41) |
|---|---|---|
| 1. కట్టుదును | | 1. కట్టబడింది - యివ్వబడింది, 2:30, 47 |
| 2. ఈ బండమీద - సత్యం | సంతృప్తి | 2. ప్రభువుగాను క్రీస్తుగాను, 2:36 |
| 3. పేతురుకు తాళపు చెవులు | | 3. పేతురు వాటిని ఉపయోగించాడు, 2:36-41 |
| 4. పేతురు బంధించాడు | | 4. అందరు లోనయ్యే షరత్తులు, 2:36-41 |
| 5. పేతురు విప్పాడు | | 5. 3000 మంది విప్పబడ్డారు, 2:38, 41 |

2. అలాగైతే, సంఘము ఎప్పుడు స్థాపింపబడినట్టు (అపొ. 2:1)?

## రాజ్యము బలముతో రావలసి ఉంది

1. ప్రవచనము యొక్క "పరిశీలనను" క్రింద యివ్వబడినట్టు చదివి, అపొస్తలుల కార్యముల రిఫరెన్సులనుండి అవి ఎలా నెరవేర్చబడ్డాయో చూపించు.

| ప్రవచనము (మార్కు 9:1) | | నెరవేర్పు (అపొ. 2:1-4) |
|---|---|---|
| 1. శక్తి రావలసి ఉంది | | 1. శక్తి వచ్చింది, 2:1-4 |
| 2. రాజ్యము బలముతో రావాలి | సంతృప్తి | 2. రాజ్యము యివ్వబడింది, 2:30 |
| 3. దాన్ని చూడ కొందరు జీవించియుంటారు | | 3. కొందరు అప్పటికి జీవించియే ఉన్నారు, 2:14 |
| 4. దానికి ముందు కొందరు చనిపోతారు | | 4. యూదా మృతి పొందాడు, 1:16-18 |

2. అలాగైతే, సంఘము ఎప్పుడు స్థాపించబడినట్టు (అపొ. 2:1)?

## సంఘపు ఉనికికి అయిదు అవసరమైన విషయాలు

1. సువార్త యొక్క మూడు ప్రాథమిక వాస్తవాలు: వాటిని పేర్కొనుము (1 కొరింథీ. 15:3, 4). క్రీస్తు లేపబడనియెడల, వెంట వచ్చే ఏడు కీడులను పేర్కొనుము (1 కొరింథీ. 15:13-19).

**2. ఆవశ్యకమైన నాల్గవది: ఎవరి నామములో పాపక్షమాపణ (లూకా 24:47ఎ; అపొ. 2:38)?**

**3. ఆవశ్యకమైన అయిదవది: పరిశుద్ధాత్మ ఏమి చేస్తాడు (యోహాను 14:26; 16:8, 13)?**

ఎ. ఈ ఆవశ్యకమైన అయిదు ఎక్కడ ప్రారంభమౌతాయి (లూకా 24:46, 47)?

బి. ఈ సంగతులను శిష్యులు ఎప్పుడు ప్రకటించాలి (లూకా 24:48, 49)?

(1) క్రీస్తు శరీరధారియై ఉండగా వీటిని ఎందుకు ప్రకటించకూడదు? అవి అప్పటికి వాస్తవాలు కాలేదు. మొదటిగా అవి వాస్తవాలు కావలసియుంది. ఆయన మృతులలోనుండి లేపబడతాడని ఆయన శిష్యులలో ఒకడు కూడా నమ్మలేదు. ఆయన వారికి ప్రత్యక్షమైనంత వరకు ఎవడే నమ్మలేదు. ఈ క్రింది రుజువులను చూడు:

(2) పునరుత్థాన సమాచారాన్ని ఆయన శిష్యులు ఎలా స్వీకరించారు (మార్కు 16:11, 14).

(3) మొదట ఆ సందేశాన్ని తోమా ఎలా తీసికొన్నాడు (యోహాను 20:24, 25)? కాబట్టి, అప్పటికి సంఘం స్థాపింపబడియుంటుందా? ఆ అయిదు ఆవశ్యకమైన వాస్తవాలు – స్థాపింపబడిన వాస్తవాలైనప్పుడు అది స్థాపింపబడింది.

సి. పేతురు తొలి సువార్త ప్రసంగంలో ఆ అయిదు ఆవశ్యకమైనవాటిని చూడు (అపొ. 2:4, 23, 24, 32, 33, 38). ఏ దినమున సంఘం స్థాపింప బడింది (అపొ. 2:1)?